



టైపు చేస్తున్న జానకిని చూస్తుంటే కళ్ళార్పబుద్ధి కావటం లేదు రామ్మూర్తికి. జానకి చేతి వేళ్ళు పియానో మీద సుకుమారంగా నాట్యం చేసున్నట్లు అనిపించింది రామ్మూర్తి ప్రాణానికి. మరొక టైపిస్టు రంగారావు దంచేస్తున్న టైపు మిషన్ ప్రింటింగ్ మిషన్‌లా హోరు చేస్తున్నది.

ఆఫీసులో ఉన్న ఇద్దరు టైపిస్టులు రంగారావు, పారిజాతం. వేరే ఫరమ్‌లో మంచి జాబ్ దొరికి రిజయిన్ చేసి వెళ్ళింది పారిజాతం. ఆ వేకెన్సీలో కొత్తగా వచ్చి చేరింది జానకి.

పారిజాతంకు ఒక అలవాటు ఉండేది. టైపు చేయవలసిన పేపర్స్ ఉంటే ట్రేలో పడేసి పొమ్మంది. ఎవరైనా స్వయంగా పట్టుకొస్తే ఆఫీసు పనికికూడ అంత దగ్గరకు వచ్చి చెప్పవలసిన పనిలేదు. రొటీన్‌లో అవుతాయి అనేది.

మరి జానకి ఎలాగో మాటాడనిస్తుందో లేదో. అందులో తన సీటుకు టైపింగ్ వర్కు ఎక్కువ. నాలుగు రోజులు జరిగితే గాని తెలియదు అనుకున్నాడు రామ్మూర్తి.

రామ్మూర్తి ముప్ఫయవ పడిలో ఉన్నాడు. పెళ్ళయి పది సంవత్సరాలయిందేమో. నలుగురు పిల్లలు. వాళ్ళతో ఇంట్లో సతమతమయ్యే రోగిష్ఠి భార్య.

"రామ్మూర్తిగారూ!"

"

"రామ్మూర్తిగారూ"

" "

"ఏదో పరధ్యానంలో ఉన్నట్టున్నారు" రంగారావు పిలుపుకు ఉలిక్కి పడ్డాడు రామ్మూర్తి.

"అబ్బే ఏమిలేదండి" అంటూ జానకి నుంచి చూపు రంగారావు వైపు మార్చాడు రామ్మూర్తి.

"కొంచెం ఈ వర్డ్ చెపుతారా. అర్థంకావటం లేదు" టైపు ఆపి రామ్మూర్తిని దగ్గరకు రమ్మని పిలిచాడు రంగారావు.

"ఏదీ చూదాం. మినిట్స్" అన్నాడు రామ్మూర్తి కుర్చీలోంచి లేవబోతు.

"ఈ కొంచెం అయ్యేవరకు కూర్చోండి సార్. డౌట్స్ వస్తే వెంటనే చెప్పవచ్చు" రంగారావు లేవబోతున్న రామ్మూర్తి భుజం మీద చేయివేసి కూర్చోబెడుతూ.

"అర్జంటు సెటిల్‌మెంట్ ఒకటి తయారు చేస్తున్నాను. డౌట్స్ అడ

## తన కళ్ళలోకి చూస్తూ తల ఆడిస్తూ పెద్ద కళ్ళను అర మోడ్పులు చేస్తూ జానకి తనకు కన్నుకొడుతూ ఆ మాట అంటుంటే సీతా స్వయంవరంలో వలపుదండ మెడలో పడినట్లయింది రామ్మూర్తికి అయినా తమాయించుకున్నాడు...

గండి వచ్చి చెపుతాను అంటూ తన సీటుకు వచ్చాడు రామ్మూర్తి.

రంగారావు చేత టైపు చేయించుకోవాలంటే అదే బోరు. పక్కన కూర్చొని డిక్టేట్ చెయమంటాడు టైపు అయ్యే పని తక్కువ. ఆయన సోది ఎక్కువ. అ అలవాటే జానకికి వుంటే ఎంత బావుండు. ఏవక్కో కబుర్లు చెప్పుకుంటూ పనిచేసుకో వచ్చు అనుకున్నాడు రామ్మూర్తి.

సీటులో కూర్చొని తలవంచుకుని స్టేట్‌మెంట్ తయారుచేస్తున్న రామ్మూర్తికి జానకిని చూడటానికి వీలులేదు. అందువల్ల అసలు ఆమెను చూడటం లేదు అనుకుంటే పొరపాటే. అతని చెవులు రాడార్‌లా పని చేస్తున్నాయి. మోగుతూ, ఆగుతూ వచ్చే శబ్ద విరామాన్ని బట్టి జానకి ప్రతి కదలికను రికార్డు చేస్తున్నది అతని నాడీ మండలం.

అరగంటలో య్యే స్టేట్‌మెంట్ పూర్తికావటానికి మూడుగంటలు పట్టింది రామ్మూర్తికి. అన్నీ కొట్టివేతలు. ఓవర్ రైటింగ్స్. మధ్య మధ్యలో రంగారావు ఆహ్వానాలు.

రఫ్ స్టేట్‌మెంట్ మరీ ఘోరంగా వుందని ఫైరుచేసి రఫ్ స్టేట్‌మెంట్‌ని చూసుకుంటూ దారపు పోగులా చింపాడు. రఫ్ స్టేట్‌మెంట్‌ని మేనేజర్ చూస్తే తన రికార్డును చింపి పోగులు పోసేవాడు, జానకిచూస్తే... జానకి చూస్తే... ఎలా ఉంటుందో అనుకున్నాడు రామ్మూర్తి. రఫ్ స్టేట్‌మెంట్ నిండా రకరకాల బొమ్మలు. పిచ్చిగీతలు. పేర్లు. ఇంకొకరి పేరయితే బ్రతికిపోవు. రామూర్తిఅని జానకి అని. జానకి రామ్ అని స్టేట్‌మెంట్ రిమార్క్స్ కాలం నిండా అదే రామకోటి.

రామ్మూర్తికి అవకాశం దొరికింది.

రామ్మూర్తి చూస్తుండగా టైపు చేస్తూ మధ్యలో ఒకసారి జానకి తలెత్తి చూసింది. తన కళ్ళు చాలవన్నట్టుగా గుడ్లప్పగించి జానకి నిండు తనాన్ని చూస్తున్నాడు రామ్మూర్తి. సిగ్గుపడినట్లు తల వంచుకుంది జానకి. చూపు మార్చాడు రామ్మూర్తి.

కాని మనస్సు మాత్రం మార్చలేకపోయాడు. ఆమె చూపులో తనకు కన్నుకొట్టినట్లు అనుమానం వేసింది రామ్మూర్తికి.

అంతే ఆ ఊహలో రామ్మూర్తి గుండె ఒక్కసారి స్పందించుకుంది.

తనకు కన్నుకొట్టిందా అన్నను అది తప్పక అదే. అనుమానాన్ని రూఢీచేసుకోవాలి. ఎలా .. ఎలా... అనుకున్నాడు రామ్మూర్తి.

రోజులు గడుస్తున్నాయి.

రామ్మూర్తి ఎటువంటి ఎక్కడ లేని స్టేట్‌మెంట్, లెటర్స్ పుట్టుకొస్తున్నాయి. రంగారావుకు టైపుకు లెటర్ పంపేవాడు. అతను టైపు చేస్తుండగానే అర్జంటు అంటూ మరొక స్టేట్‌మెంట్ పంపేవాడు రామ్మూర్తి. ఈ ప్రవాహం ఎటుకో లేని రంగారావు తను టైపు చేస్తుండగా వచ్చినదాన్ని జానకికి పంపేవాడు. తన దగర ప్రవాహం పుట్టించలేనపుడు ఎవరైనా రంగారావుకు టైపుకు పేపరు వచ్చే వరకు ఆగేవాడు. దగ్గరకు వచ్చిన పేపరు రంగారావు టైపు మిషన్‌లో ఎక్కించి ప్రారంభింపగానే తన పేపరు పంపేవాడు రామ్మూర్తి. దాన్ని జానకికి పంపేవాడు రంగారావు. ఈ వరుస బాగుందనుకున్నాడు రామ్మూర్తి.

రంగారావుకు వెళ్ళే లెటరు నేటుగా వెళ్ళేది. జానకి వెళ్ళే స్టేట్‌మెంట్ అంతా కరెక్షన్స్. అవి అర్థంకాక రామ్మూర్తి దగ్గరకు వచ్చి డవుట్స్ క్లియర్ చేసుకుని వెళ్ళేది జానకి. ఈ వరుస మరీబాగా కుదిరిందనుకున్నాడు రామ్మూర్తి.

పరిచయం పెరిగింది రామ్మూర్తి జానకితో ఆఫీసుమొత్తంమీద జానకి ఎక్కువ మాటాడేది రామ్మూర్తితోనే దానితో రామ్మూర్తి పూర్తి తృప్తిగా ఉన్నాడనుకోవటం పొరపాటు. ఆమె అందరితోనూ అదే విధంగా మాట్లాడేటపుడు బాధ కలిగేది. కాని రామ్మూర్తి ఎక్కువ చనువు తీసుకున్నా జానకి అభ్యంతర పెట్టేది కాదు.

జానకి కొత్తగా చేసిన రోజు పరిచయ నమస్కారంచేస్తూ చూసిన చూపు పదేపదే నెమరు వేసుకునేవాడు రామ్మూర్తి "తొలి చూపులోనే నన్ను తాలిచేసిన జానకీ, నీ వలపు వలలో చిక్కుకున్నాను" అని స్వగతం పాడుకునేవాడు.

టైపుచేస్తున్న జానకి కొంగుజారితే రామ్మూర్తి కళ్ళకు విందే. ఆమె గ్రహించేసరికి గుడ్లప్పగించి దక్కినంత తాగుతూ ఉండేవాడు. ఆమె డవుట్స్ తెలుసుకోవటానికి తనసీటు దగ్గరకు వచ్చి టేబిల్ మీద చేయి ఆనించి వయ్యారంగా వంగినప్పుడు అతని పరవశం చెప్పనే అక్కర్లేదు. ఆ సమయంలో అతని ముఖంలోకి చూస్తే ఎవరైనాఇట్టే గ్రహించగలరు.

అలాంటి రామ్మూర్తి మనసు సంతోషంతో నాట్యం చేసిందోరోజు. తనకాఅదృష్టం ప్రసాదించినందుకు ఇష్టదైవం శ్రీకృష్ణ పరమాత్మకు ధన్యవాదాలు చెప్పుకున్నాడు రామ్మూర్తి.

రంగారావు లీవ్

ఓ పెద్ద స్టేట్‌మెంట్‌ని డ్రాయరు సొరుగులోంచి బయటకు లాగాడు.

"ఈ స్టేట్‌మెంట్ కొంచెం టైపు చేసి పెడతారా? అర్జంటుగా కావాలి" అడిగాడు జానకిని.

"ఓ యస్ దానిదేముంది. కాని దీని నిండా కరెక్షన్స్ ఉన్నాయి. మీరు దగ్గరకూర్చుని చెపుతారా" జానకి ఆహ్వానానికి రామ్మూర్తి గుండె పరుగులు తీసింది.

ఆహా ఎంత అదృష్టం, వెతుక్కుంటూ వచ్చింది అనుకున్నాడు రామ్మూర్తి. "పక్కన కూర్చొని చెప్పటం మొదలు పెడితే మీకు ఇబ్బంది కాదుకదా" రివర్స్‌గేర్ వేశాడు.

"ప్రతిసారి మీ దగరకు వచ్చేకంటే మీరు నా దగర ఉంటేనే నాకు సుఖముండి" అంది జానకి కన్నుకొట్టి.

దాంతో రామ్మూర్తికి కొండ ఎక్కినంత ధైర్యం వచ్చింది. శరీరంలో అగ్నిపర్వతం రగులుతున్నట్టు అనిపించింది. లావాలా ఆవిరి బయటికి వస్తున్నది.

తన కళ్ళలోకి చూస్తూ తల ఆడిస్తూ పెద్ద కళ్ళను అరమోడ్పులు చేస్తూ జానకి తనకు కన్నుకొడుతూ ఆమాట అంటూంటే సీతా స్వయంవరంలో వలపుదండ మెడలో పడినటయింది రామ్మూర్తికి.

అయినా తమాయించుకున్నాడు అతికష్టంమీద రామ్మూర్తి. ఇంకొక్క అవకాశం జానకికి ఇచ్చి తను రిప్లయ్ ఇద్దామని నిశ్చయించుకున్నాడు.

పక్కన కుర్చీలో సర్దుకు కూర్చున్నాడు. రామ్మూర్తి స్టేట్‌మెంట్ డిక్టేట్ చేస్తుంటే జానకి టైపు చేస్తున్నది. రామ్మూర్తి డిక్టేషన్ నడుస్తూనే ఉన్నది నాలుగు మాటలు చెప్పటం పరధ్యానంలో పడటం. అమె నెక్స్ట్ అనేసరికి గాని ఈ లోకానికి వచ్చేవాడుకాదు. యాంత్రికంగా అతని డిక్టేషన్ నడిచినా అతని మనసు ఆమెకు ఇంకా ఇంకా దగ్గరకు జరగాలని ప్రయత్నిస్తూనే ఉంది.

"కాఫీ కావాలాసార్?" మధ్యలో కేంటిన్ బాయ్ వచ్చాడు.

"రెండు కాఫీ" రామ్మూర్తి ఆర్డర్ ఇచ్చాడు.

"వద్దండి ఐ లైక్ ఫిఫ్టీ, ఫిఫ్టీ"

అయిదుగంటలు అయింది. అంతా సీట్లు సర్దుకుని ఆఫీసు వదలటానికి సిద్ధపడుతున్నారు. రామ్మూర్తి స్టేట్‌మెంట్ మిగిలే వుంది.

"ఈకొంచెంపూర్తిచేసిపోదామా?" అన్నాడు రామ్మూర్తి.

"వద్దండి. రేపు చూద్దాం. ఇప్పటికే అలసిపోయాను" అవులించింది జానకి రెండు చేతులూ పైకి ఎత్తి ఒళ్ళు విరుచుకుంటూ. పమిట జారడంతో బయటపడిన వొంపుల్ని విస్మయత్వంలో చూస్తున్న రామ్మూర్తివైపు చూసి కన్నుకొట్టి.

ఆ భంగిమలో ఆమె ఆహ్వానాన్ని చూసిన రామ్మూర్తి మనసుశరీరాన్ని అదుపులో నిలుపలేకపోయింది ఆ ఎత్తినచేయి దింపకముందే ఆమెను కౌగలించుకుంటే అనుకున్నాడు రామ్మూర్తి.

అంతే.

రామ్మూర్తి యీ ప్రపంచాన్ని మరిచిపోయాడు.

ఒక చేతిని నడుంచుట్టూ వేయ బోతూ, మరో చేత్తో పైకెత్తిన చేతిని జానకి దించకుండ పైనే పట్టు కున్నాడు.

ఎత్తిన చేయి రామ్మూర్తి చేతి పట్టులో వుండగా అది విడిపించు కునే ప్రయత్నం చేస్తూ రెండవ చేత్తో రామ్మూర్తి చెంప ఛెళ్ళు మనిపించింది జానకి.

"యూ బ్రూట్ వాట్ డు యు థింక్" పెద్దగా కేకలు వేసింది జానకి


కర్నాటక
రాష్ట్ర లాటరీ

గొప్ప బహుమతి
రూ.10 లక్షలు

7 ప్రథమ బహుమతులు
రూ.1,00,000

7 ద్వితీయ బహుమతులు
రూ.10,000

350 పంచమ బహుమతులు
రూ.100

49 తృతీయ బహుమతులు
రూ.1,000

3,500 షష్ఠమ బహుమతులు
రూ.20

70 చతుర్థ బహుమతులు
రూ.500

70,000 సప్తమ బహుమతుల
రూ.10

రూ.26,59,000 విలువగల
73,984 నగదు బహుమతులు

ప్రతి టిక్కట్టు
రూ.2/-

బంపర్
పది లక్షల
డ్రా
10-5-79

(m) మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ బెంగుళూరు.


ఆమె కేకలు విని పక్కరూమ్‌లో ఉన్న హెడ్ క్లర్క్ పరుగున వచ్చాడు మరో ఇద్దరూ వచ్చారు.

"ఏమిటి జరిగింది జానకిగారూ?" హెడ్‌క్లర్క్ రామ్మూర్తిని చూస్తూ జానకిని అడిగాడు.

"ఈ రోగ్ చూడండి నా చేయి పట్టుకున్నాడు."

"వాట్ రామ్మూర్తి. వాట్ హే పెండ్?" హెడ్ గదమాయించాడు రామ్మూర్తిని

"ఏమీలేదండి. నా వాచ్ ఆగిపోయింది. టైము చూద్దామని ఆమె వాచి పట్టుకు చూశాను"

"టైము చూడటాని అదా మార్గం మేనర్ లెస్ బ్రూట్ బుకాయిస్తున్నాడు సార్" జానకి పెద్దగా అరిచింది

"ఒక్క నిముషం లోపలికి రండి" అని పక్కన ఉన్న ఇదరు క్లర్కులనూ, రామ్మూర్తిని పిలుచుకుని లోపలికి వెళ్ళాడు హెడ్.

వాళ్ళతో మాట్లాడి పంపించాడు. రామ్మూర్తిని గురించి హెడ్‌కు తెలుసు జానకి విషయం వారి అభిప్రాయం అడిగాడు.

జానకిని లోపలికి పిలిచాడు హెడ్

"ఏమిటి జరిగింది" అడిగాడు జానకికి ఎదురుగా ఉన్న కుర్చీ చూపిస్తూ.

"అయనకు మేనర్స్ లేవండి" నర్వస్‌గా అరిచింది జానకి.

"మీరు అతనికి చనువు ఇవ్వకుండ ఉండవలసింది.... ఈజీగా కూర్చోండి.... చేతులు నొప్పిపుడతాయి చేతులు మీద బరువు పెట్టి బలక్కు అనకండి"

"అతని సహజ ప్రవర్తనే అలా అనుకున్నాను"

"సహజంగా స్త్రీల విషయంలో అతని ప్రవర్తన అలాగే ఉంటుంది పమిట జారిపోయింది సర్దుకోండి"

"అలా అని తెలియదు. అందరితో మాటాడినట్టే అతనితో మాటాడాను"

"కాని అతను అందరిలాంటి వాడు కాదు ఎదురు చూసే వానికి అవకాశం ఇచ్చినట్టుయింది.... ఆవులించేటప్పుడు కాని దగ్గేటప్పుడు కాని చేతిని కాని రుమాలును కాని నోటివగ్గర పెట్టుకోవాలి చేతులు దించండి"



ఎసువుతుంది

"టైమెంతయిందే లలితా?" హడావుడిగా అడిగింది కవిత

"అయిదు నిమిషాల తక్కువ"

"అయితే మరో అయిదు నిమిషాల్లో...."

"ఏమవుతుంది?" ఆత్రంగా అడిగింది లలిత

"పదవుతుంది" తక్కున అంది కవిత

—నాగేంద్ర (పల్లవి) అనందపురం

"కాని అతని విషయంలో నా తప్పేముంది"

"చూడమ్మా, నాకు ఏభై అయిదు దాటింది వయస్సు. పని చేసి చేసి శరీరంలో శక్తికూడ లేదు. మా ఆఖరి అమ్మాయి కంటే కూడా చిన్న దానివి. ఆఫీసులో నీగురించి విన్నాను. నాతో మాట్లాడిన నాలుగు నిముషాల్లో కుర్చీలో కూర్చునేతీరు, పమిట జారిపోయినా తెలియని స్థితి, మాటాడేటపుడు ముఖాన్ని మరీ దగ్గరకు తేవటం చూసుంటే వయస్సు మళ్ళిన వాడిని కాబట్టి వెగటుగా ఉంది. ఇంతవరకు నీకీవిషయం ఎవరూ చెప్పటం తటస్థపడక పోవచ్చు. ముఖ్యంగా నీకు కళ్ళు ఆర్పే అలవాటుంది. అది స్త్రీ పురుషుల మధ్య కనిపిస్తే అపార్థాలకు దారి తీస్తుంది నలుగురిలో మెలిగే టప్పుడు మేనర్స్ తెలియాలి ముఖ్యంగా నీవంటి ఆడపిల్లలు. లేకుంటే మనం పట్టించుకోని చిన్న మేనర్స్ ఇలాంటి అనర్థాలకు దారి తీస్తాయి"

ఇంటో అమ్మ ఎంత పోరుతున్నా తను లెక్క చేయలేదు దాని అర్థం, ఫలితం ఇదా అని దారిపొడుగునా ఆలోచిస్తూ ఇంటికి దారితీసింది జానకి.